



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 284 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 01-02-2026 పేజీలు-8 | వెల: రూ. 5.00

## బంగాళాఖాతంపై భారత్ నోటమ్ జారీ..

- ఫిబ్రవరి 5-6 తేదీల్లో బంగాళాఖాతంపై 3,190 కిలోమీటర్ల పరిధిలో విమానాలను అనుమతించబోమని ఎయిర్‌లైన్లకు నోటీసులు
- క్షిపణి పరీక్షల కోసం భారత్ ఈ నోటీసులు జారీ




2 లో

## టీఎంసీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయం..

- బెంగాల్‌లోని ప్రతి వర్గం ఒకరితో ఒకరు గొడవ పడేలా చేసి, ఐకమత్యాన్ని దెబ్బతీయడంలో మమత సిద్ధహస్తురాలు
- సరిహద్దులో కంచె ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరాం
- కానీ, ఇంతవరకు భూమి కేటాయించలేదు.
- మమత ప్రభుత్వంపై అమిత్ షా ఫైర్



న్యూఢిల్లీ,

పశ్చిమ బెంగాల్‌లోని, మమతా బెనర్జీ ఆధ్వర్యంలో నడుస్తున్న టీఎంసీ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీదే అని వ్యాఖ్యానించారు. ప.బెంగాల్, సిలిగురిలో శనివారం జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ పాలనను తీవ్రంగా తప్పుబట్టారు.భారత సరిహద్దు (పశ్చిమ బెంగాల్) ప్రాంతంలో కంచె ఏర్పాటు చేసేందుకు బీఎస్ఎఫ్‌కు భూమి అవసరం. సరిహద్దులో కంచె ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరాం. ఈ అంశంపై ఇప్పటికే మమతకు ఏడుసార్లు లేఖలు రాశాం. చివరకు నేనే నేరుగా మమత కార్యాలయానికి వెళ్లి మరీ భూమి గురించి అడిగా. కానీ, ఇంతవరకు భూమి కేటాయించలేదు. బెంగాల్‌లోని ప్రతి వర్గం ఒకరితో ఒకరు గొడవ పడేలా చేసి, ఐకమత్యాన్ని దెబ్బతీయడంలో మమత సిద్ధహస్తురాలు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీది. -మిగతా 2 లో

## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

### నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు

- అయిన మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఏసీపీకి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి



హైదరాబాద్,

జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను -మిగతా 2 లో



# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

### స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ



- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు.
- భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి
- కాంగ్రెస్ నేతలకు సూచించిన సీఎం రేవంత్

హైదరాబాద్,-

మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ -మిగతా 2 లో

# ముగిసిన జనజాతర


### గద్దెలు వీడిన అమ్మవార్లు

- చిలకలగుట్ట చేరిన సమ్మక్క
- జయజయధ్వానాలతో వీడ్కోలు
- ఇళ్లకు పయనమైన భక్త జనం

మేడారం,-

మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని -మిగతా 2 లో





## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

న్యూఢిల్లీ,

కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం -మిగతా 2 లో


## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా.. సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

- శాసనసభ పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె

ముంబై,-

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప -మిగతా 2 లో



## ప్రపంచ దేశాల్లో బిచ్చమెత్తుకున్నాం

- అప్పులిచ్చి ఆదుకోవాలని వేడుకున్నాం.
- పాకిస్తాన్ విదేశీ రుణాల మీద ఆధారపడటం సిగ్గు చేటు
- వాళ్లు చెప్పిన అనేక పనులు చేసేందుకు ఒప్పుకోకతప్పలేదు
- పాక్ ఆర్థిక స్థితిపై ప్రధాని

న్యూఢిల్లీ,

బిచ్చగాళ్లు బిచ్చం కోసం ఇంటింటికీ తిరిగినట్లు తాము కూడా అప్పు కోసం ప్రపంచ దేశాలు తిరిగామని చెప్పుకొచ్చాడు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్. పాక్ ఆర్థిక పరిస్థితి ఎంత దిక్కుమాలిన స్థితిలో ఉందో నేరుగా ఇలా ఆ దేశ ప్రధానే చెప్పడం విశేషం. తాను, దేశ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ కలిసి అప్పు కోసం ప్రపంచ దేశాలు తిరిగినట్లు చెప్పుకొచ్చాడు. పాకిస్తాన్‌లో జరిగిన ఒక సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ విషయం వెల్లడించాడు.దాయాది దేశం పాకిస్తాన్ దివాళా అంచున ఉంది. అందుకే తమకు ప్రపంచ దేశాలు అప్పులిచ్చి ఆదుకోవాలంటూ అనేక దేశాలు తిరిగినట్లు షెహబాజ్ షరీఫ్ వెల్లడించాడు. తనతోపాటు పాక్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిం మునీర్ కలిసి వివిధ దేశాలు తిరిగినట్లు చెప్పుకొచ్చాడు. -మిగతా 2 లో



## రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం
- కుప్పం పర్యటనలో మండిపడ్డ సీఎం చంద్రబాబు



2 లో

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

- గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
- అన్యాయం జరిగితే బీజేపీ ఎంపిలదే బాధ్యత
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

మొదటి తరువాయి

ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా.. సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు. విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది.

# ప్రపంచ దేశాల్లో బిచ్చమెత్తుకున్నాం

మొదటి తరువాయి

అనేక దేశాలకు వెళ్లి తమకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా సిగ్గు లేకుండా అడుక్కున్నామని, ఈ సమయంలో తామెంతో సిగ్గుపడ్డట్లు, అవమానాన్ని ఎదుర్కొన్నట్లు షరీఫ్ చెప్పాడు. "పాకిస్తాన్ విదేశీ రుణాల మీద ఆధారపడటం సిగ్గు చేటు. దీనివల్ల దేశం ఆర్థికంగా బలహీనంగా మారుతుంది. ఆత్మగౌరవం దెబ్బతింటుంది. మన అధికారులు.. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ అసిం మునీర్ ఇబ్బంది ఎదుర్కొన్నాడు. నేను, అసిం కలిసి ప్రపంచ దేశాలు తిరిగి డబ్బు కోసం అడుక్కున్నాం. ఈ సమయంలో ఎంతో అవమానంగా ఫీలయ్యాం. తలవంచుకుని రుణాలు తీసుకున్నాం. ఈ సమయంలో వాళ్లు చెప్పిన అనేక పనులు చేసేందుకు ఒప్పుకోకతప్పలేదు. విదేశీ రుణాలు ఎక్కువగా తీసుకోవడం వల్లే ఐఎంఎఫ్ రుణాలివ్వడం లేదు. మన మిత్రదేశాలైన చైనా, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ దేశాలు ఎంతో సాయం చేశాయి. పాక్ ఆర్థిక సంక్షోభంలో అండగా నిలబడ్డాయి" అని షెహబాజ్ షరీఫ్ చెప్పుకొచ్చాడు. పాకిస్తాన్ ఆర్థిక పరిస్తితి అత్యంత దయనీయ స్థితిలో ఉందని చెప్పేందుకు ఆ దేశ ప్రధాని మాటలే సాక్ష్యం. విదేశీ రుణాలు ఇస్తే తప్ప ఆ దేశం ప్రస్తుతం నిలదొక్కుకునే పరిస్థితి లేదు.

## టీఎంసీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయం..

మొదటి తరువాయి

ఇంత అవినీతికి పాల్పడే ప్రభుత్వం మరొకటి లేదు. ఆనందపూర్ వేర్ హౌజ్‌లోని మోమో ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారికి నా నివాళులు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదు. మమతా బెనర్జీ అవినీతి వల్ల జరిగిన ఘటన. ఈ ఫ్యాక్టరీలో ఎవరి డబ్బు ఉంది..? ఫ్యాక్టరీ ఓనర్ విదేశాలకు ఎలా వెళ్లారు..? ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదు..? ప్రమాదం జరిగిన 32 గంటల తర్వాతగానీ మంత్రి అక్కడకు చేరుకోలేదు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాగా.. ఈ ఘటనలో 21 మంది కూలీలు మరణించారు.

# బంగాళాఖాతంపై భారత్ నోటమ్ జారీ..

**-ఫిబ్రవరి 5-6 తేదీల్లో బంగాళాఖాతంపై 3,190 కిలోమీటర్ల పరిధిలో విమానాలను అనుమతించబోమని ఎయిర్‌లైన్లకు నోటీసులు**

**-క్షిపణి పరీక్షల కోసం భారత్ ఈ నోటీసులు జారీ**




న్యూఢిల్లీ,

బంగాళాఖాతం పై భారత్ నోటమ్ జారీ చేసింది. ఫిబ్రవరి 5-6 తేదీల్లో బంగాళాఖాతంపై 3,190 కిలోమీటర్ల పరిధిలో విమానాలను అనుమతించబోమని ఎయిర్‌లైన్లకు నోటీసులు ఇచ్చింది. గతంలో 2,530 కిలోమీటర్లు ఉన్న నోటమ్ పరిమితిని ఇప్పుడు సుమారు 3,190 కిలోమీటర్లకు పెంచినట్లు తెలుస్తోంది. క్షిపణి పరీక్షల కోసం భారత్ ఈ నోటీసులు జారీచేసినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. సముద్ర ఆధారిత క్షిపణి పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో బంగాళాఖాతం గగనతలంలో ఎలాంటి పౌర విమానాలు ఎగరడానికి అనుమతి ఉండదని ఆ కథనాలు తెలిపాయి. కాగా క్షిపణుల ప్రయోగంపై భారత ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పెద్ద మొత్తంలో ఆయుధాలను సమకూర్చుకుంటున్నది. స్వదేశీ ఆయుధాల తయారీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలు క్షిపణి పరీక్షలను చురుకుగా నిర్వహిస్తున్నది.

# ముగిసిన జనజాతర

మొదటి తరువాయి

గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల వనప్రవేశం




కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం వనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

మొదటి తరువాయి

తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ



కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్య, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

మొదటి తరువాయి

ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు.
'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

- **పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు**
- **అందుకోసం 700 కోట్లు తగలేశారు**
- **ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం**
- **కుప్పం పర్యటనలో మండిపడ్డ సిఎం చంద్రబాబు**



చిత్తూరు,

ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

**-గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి**
**-అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత**
**-మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్,

కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# నల్లమలలో ఘనంగా
# గద్దర్ జయంతి వేడుకలు





**అచ్చంపేట/అమ్రాబాద్ ,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలం మన్ననూరులో ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ విగ్రహానికి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గద్దర్ తన ఆటపాటలతో పల్లె పల్లెలో ప్రజా ఉద్యమానికి ఊపిరి పోసి, ఎలాంటి హింసకు పాల్పడకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తిని వ్యాప్తి చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల నాయక్, మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభ, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్, గద్దర్ అభిమానులు, కళాకారులు పాల్గొన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద టీజేఎస్ ఆధ్వర్యంలో గద్దర్ 78వ జయంతి వేడుకలు జరిగాయి. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన గద్దర్ ప్రత్యేక తెలంగాణ కోసం ఆటపాటలతో ప్రజా ప్రాటును ఏర్పాటు చేసి, పార్లమెంట్ బిల్లు ఆమోదం పొందే వరకు పోరాడారని నాయకులు గుర్తుచేశారు. భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఆర్టికల్ ఆధారంగా ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో ఆయన పాటలు ప్రజలకు చైతన్యం కలిగించాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ చైర్మన్ కాశన్న యాదవ్, గద్దర్ నిర్మాణ కమిటీ సభ్యుడు పాండు, రాష్ట్ర జేఏసీ శ్రీనివాసు, మహేంద్ర, యువజన సంఘం నాయకులు రవికుమార్, రాములు, మల్లేష్, రవి, ఉస్మాన్, హరి సింగ్, అర్జున్, ముస్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక యుగంలో కమ్యూనికేషన్ సౌకర్యం అత్యంత కీలకం

**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**అమ్రాబాద్,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పదరా మండలం మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఎయిర్‌టెల్ సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు చేసి సిగ్నల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ప్రారంభానికి ముందు ఆంజనేయ స్వామిని దర్శించుకుని, ఆలయ పాలకమండలి ఘన సన్మానం చేసింది. ఎన్నో సంవత్సరాలుగా నల్లమల ప్రాంత ప్రజలు సెల్‌ఫోన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుండగా, గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆధునిక యుగంలో కమ్యూనికేషన్ సౌకర్యం అత్యంత కీలకమని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ సమస్యకు పరిష్కారం లభించిందని నాయకులు పేర్కొన్నారు.నూతన టవర్ ప్రారంభంతో భక్తులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ రాములు నాయక్, పాలకమండలి సభ్యులు, ఆలయ పూజారి వీరయ్య శాస్త్రి, మాజీ ఎంపీపీ తంగిరాల అచ్చిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## యుజిసి 2026 నూతన నిబంధనలను ఆహ్వానిస్తున్నాం

**కరీంనగర్,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో కులవివక్షను నివారించేందుకు యు జి సి తీసుకొచ్చిన నూతన నిబంధనలను ఆహ్వానిస్తున్నామని శాతవాహన జేఏసీ నాయకులు కరికే మహేష్ తెలిపారు. విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల డ్రాప్‌ఔట్స్ పెరుగుతున్నాయి, ఇది కులవివక్షకు నిదర్శనమని అన్నారు. యు జి సి గణాంకాల ప్రకారం 2023--24లోనే 378 కేసులు నమోదు కావడం పరిస్థితి తీవ్రతను చూపుతోందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో రీసెర్చ్ విద్యార్థుల నుండి అధ్యాపకుల వరకు కులవివక్షను ఎదుర్కొంటున్నారని, రోహిత్ వేముల ఘటన దానికి ఉదాహరణ అని అన్నారు. ప్రస్తుతం ఉన్న కంప్లైంట్ సెల్స్ స్వతంత్రత కోల్పోయి నిర్వీర్యంగా మారాయని, సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త నిబంధనలు విద్యార్థులకు రక్షణగా నిలుస్తాయని




అన్నారు.సుప్రీం కోర్టు నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేయడం సమంజసం కాదని ప్రశ్నిస్తూ, సమాజంలో అట్టడుగు వర్గాలపై దాడులను ఎదుర్కొనే మేధావులు, సంస్థలకు ఈఓసీలో చోటు కల్పించాలని కోరారు. అసమానతలు ఉన్న విద్యాసంస్థల్లో సమానత్వం తీసుకురావడానికి ఈ చట్టాలను కఠినంగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ జేఏసీ నాయకులు రంజిత్, ప్రేమ్, అశోక్, లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘం నూతన భవనం శంకుస్థాపన



**అమ్రాబాద్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘం నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం ఈ భవనం ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, యూత్ అధ్యక్షులు సంతోష్, లక్ష్మణ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## చీపునుంతలలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**తలకొండపల్లి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామంలో హైదరాబాద్ కామినేని



ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శృతిక, డాక్టర్ రిషి గార్లు చీపునుంతల, తుమ్మలకుంట తాండ గ్రామాల నుండి వచ్చిన సుమారు 280 మంది ప్రజలకు రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు, జ్వరం, వొళ్ళు నొప్పులు, కాళ్ల నొప్పులు తదితర వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు.సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ “వైద్యులు దైవంతో సమానం” అనే సామెత గుర్తుకొస్తుందని, గ్రామీణ ప్రజలకు ఇలాంటి సేవలు అందించడం ఎంతో సంతోషకరమని, వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు, మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మిద్దా చెన్నకేశవులు, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, ఎం. రాజు, గుమ్మడి శారదా, ఆల్వాల్ రెడ్డి, అంజమ్మ, చి. రాజు, కార్యదర్శి యాదగిరి, జిపిఒ భాగ్యలక్ష్మి, టెక్నీషియన్ టీ. సందీప్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకుల డిమాండ్




**అచ్చంపేట, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ధర్నా సందర్భంగా ముస్లిం మైనార్టీలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమని వారు పేర్కొన్నారు. పదేపదే బూతు మాటలు ఉపయోగించడం విడ్డూరమని, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ, ఐఎన్టీయూసీ టౌన్ అధ్యక్షుడు గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షుడు మౌలానా, తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీనీ గెలిపించండి



**మానకొండూర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్‌గా గెలిపించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అల్గునూరు ఓటర్లను కోరారు.శనివారం అల్గునూరులో గోపు మల్లారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వినూత్న పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. గోపు మల్లారెడ్డి గెలిస్తే డివిజన్ అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, నాయకులు కంది లక్ష్మినారాయణరెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవరెడ్డి, జాప మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ముంజ స్వాతి--శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్, తొర్తి అరవింద్, ఐతం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో గవర్నర్‌కు ఘనస్వాగతం



**మేడారం, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సమ్మక్క--సారలక్క వనదేవతల దర్శనార్థం మేడారానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఘనస్వాగతం పలికారు. గవర్నర్‌కు పూల మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.అమ్మవార్ల దర్శనానికి గవర్నర్‌తో పాటు మంత్రి సీతక్క, జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

# జనం నుండి వనంలోకి వనదేవతలు




**పాలకుర్తి ,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలు శనివారం వనప్రవేశం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగిన జాతరలో భక్తులు అమ్మవార్లను ఘనంగా కొలిచి మొక్కులు సమర్పించారు. వనప్రవేశం సందర్భంగా గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో చేరి పూజలు నిర్వహించారు.వనప్రవేశానికి ముందు ఆలయ కమిటీ సభ్యులు గద్దెలను శుద్ధి చేసి, సాయంత్రం కోయ పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవార్లను వనంలోకి ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎర్రం మల్లేశం, ఆలయ కమిటీ చైర్మన్ గాలిపల్లి నర్సయ్య, వైస్ చైర్మన్ తుంగ నర్సయ్య, కోశాధికారి గాలిపల్లి దుర్గయ్య, ముల్కాల కొమురయ్య, సర్పంచులు బండి శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ తోట స్వప్న మహేష్, రామారావుపల్లి సర్పంచ్ అన్నం లక్ష్మీ నారాయణ, ఉపసర్పంచ్ ఒడ్నాల జ్యోతి రాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో 108, 102, 1962 వాహనాల తనిఖీ



**హుస్నాబాద్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి మెదక్ జిల్లా 108, 102, 1962 సేవలకు చెందిన వాహనాలను జిల్లా మేనేజర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల పనితీరును పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.వాహనాల పనితీరు, అందించే సేవలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజు, జగన్, సతీష్, శ్రీధర్, సృజన్, ప్రవళిక, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన కాలమ్ (సమాచారం)




**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో బి.ఫార్మసీ ఏడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఫిబ్రవరి 9 నుండి 18 వరకు నిర్వహించబడతాయని, ఎనిమిదవ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలు ఫిబ్రవరి 9న జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి డి. సురేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు పరీక్షల షెడ్యూల్, ఇతర వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవలసిందిగా లేదా ఆయా కళాశాలలను సంప్రదించవలసిందిగా సూచించారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం మనందరి బాధ్యత



**మానకొండూర్, జనవరి 31, తిమ్మాపూర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భారం అనుకోవద్దని సూచించారు. వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే మన కుటుంబంతో పాటు ఇతర కుటుంబాలకు కూడా నష్టం జరగకుండా కాపాడవచ్చని అన్నారు.తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలోని సారధి చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాహనదారుల అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటి నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు.తిమ్మాపూర్ చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్‌లో ఇప్పటివరకు 22,000 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు నేర్చుకున్నారని, జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ఈ పార్క్‌ను సందర్శించి శిక్షణ పొందాలని కలెక్టర్ సూచించారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లే ప్రమాదాలు అధికమవుతున్నాయని, ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా వాటిని పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ నెలరోజులపాటు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్విజ్, రంగోలి పోటీల్లో విజేతలైన విద్యార్థులకు, మహిళలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. సమావేశంలో అధికారులు, ఆర్టీఏ, పోలీస్ సిబ్బంది, హరిత చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఇన్స్ట్రక్టర్ హారికతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం




**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విశేష సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఏవో వై.వి. మునిరామయ్య, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై చల్ల రాజన్న, ట్రాఫిక్ పి.ఎస్. మహమ్మద్ ముస్తఫా, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ విభాగానికి చెందిన ఎస్సైలు ఖలీల్, మహమ్మద్ బాషు పదవీ విరమణ పొందారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ పరిపాలన వెంకటరమణ, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దాన్ని విజయవంతంగా పూర్తి చేయడం గొప్ప విజయమని ఆయన పేర్కొన్నారు. అధికారులు అందించిన సేవలకు కుటుంబ సభ్యుల సహకారం కీలకమని గుర్తుచేశారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ స్వయంగా అధికారులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. జ్ఞాపికలు అందజేసి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్బి ఏసీపీ శ్రీనివాస్, సిఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్ రజినీకాంత్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ ,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టు వివరాలను ప్రస్తుత వివరాలతో పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బీఎల్‌ఓలు రోజువారీగా ప్రోజెని మ్యాపింగ్ వివరాలను అందించాలని, ఎబిఎల్‌ఓలు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ బూత్‌లలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బీఎల్‌ఓలు సమన్వయం చేసుకోవాలని, నిర్ణీత గడువులోగా తప్పులు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టు ప్రకారం కొత్త మ్యాపింగ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. బీఎల్వోలతో ప్రత్యేక దృష్టి పెట్టి డోర్ టు డోర్ విజిట్ ద్వారా మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. కరీంనగర్ అర్బన్‌లో మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, లక్ష్యసాధనకు అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, హుజురాబాద్ ఆర్డీవోలు కుందారపు మహేష్, రమేష్ బాబు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పశు సంపద పెంపొందించడమే లక్ష్యం.

**ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.**



**రుద్రవరం. ,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశు సంపదను పెంపొందించుకోవడం రక్షించుకోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయని రుద్రవరం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పేర్కొన్నారు. రుద్రవరం మండల పరిధిలోని పేరూరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలలో పాల్గొని వందలాది మూగజీవాలకు ఆయన వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పాడి పరిశ్రమ రైతన్నలకు వరాల వంటివని అన్నారు.ప్రతి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు.పశువుల ఆరోగ్య రక్షణ, వ్యాధుల నివారణ మరియు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.పశు వైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, ఉచిత టీకాలు మరియు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలియజేశారు.పాడి పరిశ్రమను నమ్ముకొని పశు పోషనే ధ్యేయంగా జీవిస్తున్న కుటుంబాలకు పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత పశు పోషకులందరిపై ఉందని ఈ ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పశు సంవర్ధక శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పశుసంపదను పెంపొందించు కోవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు




**హుజురాబాద్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** :హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించారు. శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత ఇమేజ్ కోసం అబద్ధపు ప్రచారాలు చేయడం, ఆపై క్షమాపణలు కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయిందని అన్నారు. జాతరలో రాజకీయ దురుద్దేశంతో వ్యవహరించడం సరికాదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. గడిచిన రెండేళ్లలో హుజురాబాద్ నియోజకవర్గానికి కాంట్రవర్సీల తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రణవ్ మాట్లాడుతూ, బాధ్యతగల పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి జాతరలో పెత్తనం నడవకపోతే మండలాన్ని తగలబెడతానని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలని కోరారు. ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసులపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా ప్రణవ్ తీవ్రంగా ఖండించారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ అధికారులపై మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. గతంలో కూడా గవర్నర్, మహిళలు, అధికారులు, కులం, మతం పేరుతో దూషించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళు_తున్నామని, పట్టణాల అభివృద్ధి కోసం 30 కోట్లు మంజూరు చేశామని, ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర పాలక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాల్సిందే

## -మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠంతో పాటు మూడు మున్సిపాలిటీల్లో ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యమని, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకే టిక్కెట్లలో ప్రాధాన్యతనిస్తామని, కరీంనగర్ కార్పొరేషన్‌లో 80 శాతం పైగా టిక్కెట్లు వారికే ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. గెలిచే అవకాశం లేని



స్థానాల్లో మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లు ఇస్తామని, టిక్కెట్ రాని వారికి నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవులు ఇచ్చి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కరీంనగర్‌లోని శుభం కన్వెన్షన్‌లో జరిగిన కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు, కో-కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధుల వల్లనే జరిగాయని, ఈ అభివృద్ధి ఆగకుండా కొనసాగాలంటే బీజేపీకి ఓటు వేయాలని కోరారు. మేయర్ పీఠం బీజేపీకి వస్తే మరిన్ని నిధులు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, పార్టీ నేతలు సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను, ఇనుగొండ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ





**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జాయింట్ కలెక్టర్ అశ్విని తానజీ వాకడే నీలగిరి ఎక్స్‌ప్రెస్ వార్షిక క్యాలెండర్‌ను జాయింట్ కలెక్టరేట్ క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, వాటి పరిష్కారానికి వేదికగా నిలుస్తోందని ప్రశంసించారు. ప్రజల సమస్యలు, స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలను మరింతగా రాసి, ప్రజలకు మరియు అధికారులకు మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఒక పత్రిక ప్రజల స్వరాన్ని ప్రతిబింబించాలి, వారి సమస్యలను నిస్సందేహంగా రాయాలి, అలా చేస్తే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. నీలగిరి ఎక్స్‌ప్రెస్ ఇప్పటివరకు చేసిన కృషి అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని రాయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నీలగిరి ఎక్స్‌ప్రెస్ పాత్రికేయ బృందం, జిల్లా ఇన్చార్జ్ దేవిశెట్టి నవీన్, కరీంనగర్ టౌన్ రిపోర్టర్లు నిలిగొండ సురేష్, బొద్ల శ్రీరాములు, తాటి పెల్లి సతీష్, అక్కెనపల్లి నాగరాజు, తొడుపునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లాభాలు 48 శాతం వృద్ధి

**హైదరాబాద్ :జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ప్రయివేటు రంగంలోని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నికర లాభాలు 48 శాతం వృద్ధితో రూ.503 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.339 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.4,902 కోట్లుగా ఉన్న ఆ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ3లో 12 శాతం పెరిగి రూ.5,492.4 కోట్లుగా నమోదయ్యాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.86 శాతం నుంచి 1.69 శాతానికి తగ్గగా.. నికర ఎన్‌పిఎలు 0.52 శాతం నుంచి 0.53 శాతానికి పెరిగాయి.

# వేంకటేశ్వరస్వామి దేవాలయంలో తులాభారం



**వినోభా నగర్, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక తులాభారం కార్యక్రమం జరిగింది. గురుడ ప్రసాదాన్ని స్వీకరించిన అశోక్ కుమార్, లహరి దంపతులకు వారి కోరిక మేరకు పుత్రుడు సూర్యాంశు జన్మించగా, ఆనందోత్సాహాలతో కుమారునికి నాణేలతో తులాభారం నిర్వహించారు. భక్తుల కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో జరిగిన తులాభారం కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి




**దేవరకొండ జనవరి 31. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సర్పంచ్ నల్లగంతుల రవి అన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ ను సర్పంచ్,ఎంఈఓ సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థులు చదువు,ఆటల్లో రాణించాలని అన్నారు. కాలానికి అనుగుణంగా విద్యార్థులు ముందుండాలని అన్నారు. అనంతరం స్కూలు ఉపాధ్యాయులకు ఎంఈఓ కుర్చీలను అందించడం జరిగింది. సాయంత్రం ట్యూషన్ వుండే విద్యార్థులకు సర్పంచ్ స్నాక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు , ఉపాధ్యాయులు బుజ్జి రాణి, షహీన్,తరుణ్, సందీప్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికలు నామినేషన్ల పరిశీలన పూర్తి




**నల్లగొండ ,జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన 2వ సాధారణ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి మొత్తం 48 వార్డులకు గాను 581 నామినేషన్లు దాఖలు చేశారు స్క్రూటీన్లో 5 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి మిగిలిన 576 నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అధికారులు వెల్లడించారు.పార్టీల వారీగా కాంగ్రెస్ నుంచి 143, బీఆర్ఎస్ నుంచి 134, బీజేపీ నుంచి 122, ఎంఐఎం నుంచి 17 నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి. బీఎస్పీ, సీపీఐ(ఎం) నుంచి చెరో 4 నామినేషన్లు ఇతర రాష్ట్రాల గుర్తింపు పొందిన/రిజిస్టర్డ్ పార్టీల నుంచి 55, స్వతంత్ర అభ్యర్థులుగా 97 మంది బరిలో ఉన్నారు.నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల సంఖ్యతో సమానంగా చెల్లుబాటు నామినేషన్లు ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# ఘనంగా సాయిరాం ఆప్టికల్స్ మొదటి వార్షికోత్సవ వేడుక



**ఆమనగల్లు, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సాయిరాం ఆప్టికల్స్ మొదటి వార్షికోత్సవ వేడుకల శనివారం ఆమనగల్లు లో శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటి వార్షికోత్సవ వేడుక సందర్భంగా ఆమనగల్లు బస్టాండ్ ఎదురుగా ఉన్నా సాయిరాం కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాపిశెట్టి అరవింద్- కళ్యాణి,రామకృష్ణ - శ్వేత దంపతులు గణపతి హోమం నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అరవింద్, రామకృష్ణ, కౌసల్య, కుమారస్వామి, శ్వేత, మణిహాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ వార్షికోత్సవం



**అడవిదేవులపల్లి, జనవరి 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అడవిదేవులపల్లి గ్రామంలో కనకదుర్గమ్మ, ముత్యాలమ్మ, అంకాలమ్మ దేవతల మూడో వార్షికోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం కుంకుమపూజలు, అభిషేకాలతో ప్రారంభమైన ఉత్సవాలు మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణతో కొనసాగాయి. అన్నదాన కార్యక్రమం గ్రామ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో రాగ్య నాయక్, ఎస్సై శేఖర్ పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య, ఎమ్మార్వో రాగ్య నాయక్, ఎస్సై శేఖర్, కూరాకుల రవీంద్రనాథ్, సినీ నటుడు కూరాకుల శ్రీనివాస్, బండి ఆంజనేయులు, పసుపులేటి హనుమంతరావు, పసుపులేటి చెన్నకేశవరులు, ఎడ్ల ఆంజనేయులు, బిళ్ళ కంటి నరసింహ, గొడుకు అన్నమయ్యతో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెండ్లి పోరుగుట్ట నుండి సమ్మక్క సారలమ్మ వన ప్రవేశం.



**ఎలిగేడు, జనవరి 32(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండలంలోని లాలపల్లి-ఎలిగేడు గ్రామాల మధ్యనున్న పెండ్లి పోరుగుట్ట వద్ద జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం సమ్మక్క-సారలమ్మలను కోయ పూజారులచే వన ప్రవేశం చేయించారు. గత నాలుగు రోజులుగా నడిచిన ఈ ఉత్సవాలు ముగిసాయి. గద్దెలపై కొలువై ఉండి భక్తులకు దర్శనమిచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నేడు అమ్మవారు వనప్రవేశం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్ రెడ్డి,రంగు లత-శ్రీనివాస్ గౌడ్, సింగిల్విండో చైర్మన్ గోపు విజయబాస్కరెడ్డి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ మండిగ రేణుక రాజనసయ్య,ఎలిగేడు ఉపసర్పంచ్ ముంజం నరేశ్ ఉత్సవ కమీటీ అధ్యక్షులు సాగర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుదాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్రావు. ఉత్సవ కమీటీ సభ్యులు, భక్తులు, ఎలిగేడు.లాలపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉండటంతో ప్రజల వినతులను స్వీకరించే ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా తిరిగి ప్రారంభిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## వివిధ రంగాల్లో సేవలందించిన రాజగిరి వీరబ్రహ్మం పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**బల్మూరు, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగుల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించిన రాజగిరి వీరబ్రహ్మం పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా ఈనాడు విలేకరిగా, కాలమిస్ట్‌గా, శ్రీవాణి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్‌గా కూడా ఆయన విశేష సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో విద్యార్థుల పోరాటాలను పత్రికల ద్వారా సమాజానికి తెలియజేసి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. విద్యార్థి నాయకులను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల ఉన్నతికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు శ్రీనాయకు, మహేందర్, యువజన సంఘం నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపు తో కేసీఆర్ కు నోటీసులు

**- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



**కడ్తాల్, జనవరి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు జారీ చేశారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని,తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని,తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

**- గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయం**

**-విరాళాలు అందించిన పలువురు భక్తులు**



**కడ్తాల్, జనవరి 31,( నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రధానార్చకులు శ్రీ మెల్లూరి వెంకటేశ్వర శర్మ,అనువంశిక అర్చకులు రఘు,వేణుగోపాల్,శ్రీధర్, పాండు,వెంకటేష్, శ్రీమన్నారాయణల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి కళ్యాణం కనుల పండువగా సాగింది. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయాన్ని పుష్పాలతో, విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలతో ఉదయం నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కళ్యాణానంతరం భక్తులకు ప్రసాదం ఏర్పాటు చేశారు.భక్తులు స్వామివారి ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. కందికంటి మల్లేష్ గౌడ్ అర కిలో వెండితో స్వామివారి ఆశీర్వాద శేట్టారి, ప్రధాన ఆలయ తూర్పు నూతన దర్వాజకు ఎర్రోళ్ల రాఘవేందర్ రూ.2,00,000/-, ఉత్తర నూతన దర్వాజ ఏర్పాటుకు మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ రెడ్డి రూ.1,57,116/- ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ రాయికంటి భిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకటేష్ ఉత్సవ నిర్వాహకులు గూడూరు శాయి రెడ్డి,చెన్నకిషన్ రెడ్డి,జయేందర్ రెడ్డి,జంగా రెడ్డి,కృష్ణమూర్తి,గంప రాములు, రామకృష్ణ, యాదయ్య గౌడ్,గూద రాములు,పెంటా రెడ్డి, శ్రీరాములు,ఆలయ ధర్మకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ నగర్ ఉన్నత పాఠశాలలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**షాబాద్, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని సర్దార్ నగర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందే సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.జిల్లా వ్యాప్తంగా 25 వేల నోట్‌బుక్స్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా సర్దార్ నగర్ గ్రామంలో విద్యార్థులకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని గందే సురేష్ పేర్కొన్నారు. తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఈ స్థాయికి చేరి, ఇప్పుడు సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం ఆనందకరమని తెలిపారు. విద్యార్థులు గురువులు బోధించిన విద్యను క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు.సామాజిక కార్యకర్త నీల రవీందర్ మాట్లాడుతూ, అబ్దుల్ కలాం చిన్ననాటి కష్టాలను గుర్తుచేశారు. ఇంటింటికి పత్రికలు పంపిణీ చేస్తూ, వీధి దీపం కింద కూర్చొని చదువుకొని, క్రమశిక్షణతో భారత రాష్ట్రపతిగా ఎదగడం విద్యార్థులకు ఆదర్శమని అన్నారు.ఫరూక్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ మాట్లాడుతూ, షాద్నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల సహకారంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీ కో-చైర్మన్, ఫరూక్‌నగర్ మాజీ అధ్యక్షుడు అనుమారీ మురళీధర్, ఆర్థిక సహకారం అందించిన బూర్గు జగదీశ్వర్, సర్దార్ నగర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు స్వరూపాన్ని మారుస్తాం



**ఆమనగల్లు, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** మున్సిపల్ ఎన్నికల్లో ఆమనగల్లు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే ఆమనగలు స్వరూపాన్ని మారుస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆమనగలు సమీపంలోని డీఎంకే కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్లో టిఆర్ఎస్, బిజెపిలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో ఎస్ టి ఓ, ఆర్డీవో,కార్యాలయాలు తీసుకొస్తానని జూనియర్ కళాశాల సమస్యను పరిష్కరిస్తున్నామని, బాధిత దళితులకు న్యాయం చేస్తామని, ప్రభుత్వం నుంచి నిధుల ద్వారా లేదా సిఎస్ఆర్ ఫండ్ ద్వారా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు సేవకులుగా పనిచేసి, జవాబు దారితనంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,గుర్రం కేశవులు, మానయ్య, జగన్, కృష్ణా నాయక్, శివలింగం, మల్లయ్య, ఒగ్గు మహేష్, కృష్ణ,అ లీం,నాసర్, మహేష్, ధోని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ 42వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఖలీద్ ఆలీ, తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గంగుల కమలాకర్ నాయకత్వంలో నగరం అభివృద్ధి సాధించిందని, కానీ గత రెండేళ్లలో కాంగ్రెస్, బీజేపీ పాలనలో కరీంనగర్ వెనుకబడి పోయిందని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ద్వారానే సాధ్యమని, కమలాకర్ నాయకత్వంలో పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో జరిగింది. ఇందులో మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు నందెల్లి మహిపాల్, మైనార్టీ నగర శాఖ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మైనార్టీ పట్టణ యువత అధ్యక్షుడు నవాజ్ హుస్సేన్, సుధాకర్ రావు, ఎండి గౌసుద్దీన్, సిద్ధిక్, సోయబ్, కబీర్ ఖాన్, ఇర్ఫాన్, సైఫ్, ఫరూక్, అయూబ్, అంజద్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండానే రెపరెపలాడుతుంది

**- వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ ,జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నగరపాలక సంస్థపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ భూస్థాపితం కావడం తప్పదని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. శనివారం ఆయన సమక్షంలో 34వ డివిజన్‌కు చెందిన పూర్ణచందర్, 47వ డివిజన్ నుంచి బండి సురేందర్ గౌడ్, 49వ డివిజన్ నుంచి పద్మశ్రీ కాంగ్రెస్‌లో చేరారు. అలాగే బీఆర్ఎస్ నుంచి జేల్లోజు జ్యోతి, శ్రీనివాస్ కూడా కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మక్కు అయ్యాయని, ప్రజలు వారిని తిరస్కరించబోతున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, అభ్యర్థులంతా మెజార్టీతో విజయం సాధించబోతున్నారని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం సందర్శించారు. హాస్పిటల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన వాషింగ్ మెషిన్‌ను ప్రారంభించిన ఆయన, చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడి, మరింత మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. త్వరలోనే హాస్పిటల్‌లో ఐసియు మరియు డయాలసిస్ సెంటర్ బెడ్స్ పెంచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ప్రభు, డా. ప్రదీప్ రాజ్, ఇతర వైద్యులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 33/11 కేవివిద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ జనవరి 31.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా,పీఏ పల్లి మండలంలోని ఎల్లాపురం (పెద్దగట్టు) గ్రామంలో 2కోట్ల 50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే బాలు నాయక్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం కావడంతో పిఎ పల్లి పెద్దగట్టు పరిసర గ్రామాలకు స్థిరమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుంది. వ్యవసాయం, గృహోపయోగం, చిన్నపాటి పరిశ్రమలు అన్నీ దీనివల్ల లాభపడతాయి. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుంది. రైతులు భూగర్భ జలాలను సాగు కోసం సులభంగా వినియోగించుకునేలా, విద్యార్థులు అడ్డంకులు లేకుండా చదువుకునేలా, గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనించేలా ఈ సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి సక్రమంగా మౌలిక వసతులు అందించడానికి కట్టుబడి ఉందని" ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిఈ బాలస్వామి,డిఈ బాల్య,ఏడిఈ సైదులు,కాంట్రాక్షన్ ఏడి దీప్తి,ఏఈ దేవుజీ నాయక్, సర్పంచ్ రమావత్ పద్మ నారాయణ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ముగిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక






**కరీంనగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షుడిగా ఎండి ఉస్మాన్ పాషా, ప్రధాన కార్యదర్శిగా జాలి మహేందర్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీగా పోలాస రామచంద్రము బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా జి.వి. రమణారావు, ఎస్. శంకర స్వామి, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్. రాజమణి ఎన్నికయ్యారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఖాజా శంషుద్దీన్, కె. మహేందర్ రెడ్డి, కె. వెంకటరమణ, ప్రచార కార్యదర్శిగా ఏ. శ్రీధర్ రావు, రాష్ట్ర కౌన్సిలర్లుగా జి.వి. మనోహర్ కుమార్, కె. మొగిలయ్య, చోటే మియా ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కరబూజ రవీందర్, పరిశీలకులుగా టి. ప్రభాకర్, సహాయకులుగా ఎం. మల్లికార్జున్, వి. బాలమురళీకృష్ణ, జి. గంగాధర్, జి. రవీందర్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. సమావేశంలో కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వవలసిన డి.ఎ.లను వెంటనే ప్రకటించాలని, నగదు రహిత వైద్య చికిత్స అందించాలని, కొత్త పి.ఆర్.సి అమలు చేయాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలను ఏకమొత్తంలో చెల్లించాలని తీర్మానం చేశారు.

## ఫిబ్రవరి 2న ఎలిగేడు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు .



**ఎలిగేడు, జనవరి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
2025 26 ఎడిషన్ 2 సీఎం కప్ ఎలిగేడు మండల స్థాయి క్రీడలను జడ్పిహెచ్ఎస్ ఎలిగేడు పాఠశాలలో ఫిబ్రవరి నెల రెండవ తారీఖున ప్రారంభించినునట్టుగా ఎలిగేడు ఎంపీడీవో భాస్కర రావు తెలిపారు. సీఎం కప్ క్రీడలను ఉద్దేశించి నిర్వహించిన మీటింగ్ లో ఎలిగేడు ఎంపీడీవో మాట్లాడుతూ ఈ క్రీడలలో భాగంగా బాల బాలికలకు వేరువేరుగా కబడ్డీ కోకో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పకుండా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉంటూ తమ రిజిస్ట్రేషన్ ఫామ్ మరియు ఆధార్ కార్డు విధిగా వెంట తెచ్చుకోవాలని రిజిస్ట్రేషన్ లేని వారికి అర్హత ఉండదు అని తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం క్లస్టర్ ఇన్చార్జిలు అయినటువంటి ఎలిగేడు (సెల్.9492555602), ధూళికట్ట(సెల్.9491481519), సుల్తానాపూర్(సెల్.9550901507) పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ ను సంప్రదించవలసిందిగా తెలిపారు . ఈ మీటింగ్ లో ఎంపీడీవో భాస్కరరావుతో పాటు ఎమ్మార్వో యాకయ్య,ఎంఈఓ నరేంద్ర చారి, ఎస్సై మధుకర్ మరియు ఎలిగేడు మండల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల పీడీ లు ప్రణయ్, శ్రీకాంత్ మరియు శ్రీను పాల్గొన్నారు.

## నేడు కోదండ రామాలయంలో మాఘ పౌర్ణమి ఉత్సవాలు



విద్యుత్తు కాంతుల మధ్య కోదండ రామాలయం .

**ఎలిగేడు, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా రాధా చైతన్య ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి ఉత్సవాలు మరియు హోమం నిర్వహించబడునని గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్,ఉపసర్పంచ్ ముంజం నరేష్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని అన్నారు.

## శతాధిక వృద్ధురాలు కడవేర్ల వీరమ్మ మృతి.



కుటుంబ సభ్యులతో వీరమ్మ.కుటుంబ సభ్యులతో వీరమ్మ.



**ఎలిగేడు, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కడవేర్ల వీరమ్మ (107) మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరమ్మ శుక్రవారం రాత్రి ఆమే స్వగృహంలో కన్నుమూశారు. వీరమ్మ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగి పోయారు. 107 సంవత్సరాలు జీవించిన వీరమ్మకు దాదాపు వంద మందికి పైగా మనుమళ్లు, మనుమరాళ్లు, ముని మనుమళ్లు, ముని మనుమరాళ్లు, కుటుంబసభ్యులతో కలిపి వీరమ్మ కు బలగం ఉంది. ఈ సందర్భంగా ఆమె కుమారులు కడవేర్ల వెంకటయ్య, కడవేర్ల వైకుంటం, అల్లుడు పర్శ శంకరయ్య, మనుమళ్లు కడవేర్ల రవీందర్ , కడవేర్ల లింగమూర్తి, రామ్మూర్తి, శంకర్ , సతీష్, శ్రీనివాస్, కామని సురేష్, ఆడెపు శంకర్, సామల రాజేంద్ర ప్రసాద్ , ఇప్పకాయల చంద్రమౌళి, సిరిపురం రాఘవులు, గున్నాల కనకయ్య లతో పాటు పలువురు కుటుంబ సభ్యులు వీరమ్మ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై దాడిని ఖండిస్తున్నాం

**-నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి**
**-మంత్రికి భద్రతను వెంటనే పెంచాలి**
**-సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ డిమాండ్**

**మాసాబ్ ట్యాంక్,జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై జరిగిన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలనీ, సెక్యూరిటీ పెంచాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా నెపంతో మంత్రిపై జరిగిన దాడిని స్థానికులపై నెట్టాలని చూడటం ఆ శాఖ వైఫల్యానికి నిదర్శనమని



ఎస్సిడిడి ఎం ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ మరియు రాష్ట్ర కార్యవర్గం

ఆరోపించింది. భారతదేశంలోనే కోట్లాదిమంది భక్తులతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మేడారం గిరిజన జాతరలో మంత్రిపై దాడి జరుగుతే కొన్ని వర్గాలు ఆ దాడిని పక్కదారి పట్టించాలని చూడటం ఎంతవరకు సమంజసమని ఎస్ సి డిడి స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ ప్రశ్నించారు. మంత్రిపై దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఉప్పు సత్యనారాయణ తెలిపారు. ఈ దాడి సంఘటనలో బాధ్యులైన వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ పై విచారణ పేరిట కాంగ్రెస్ చిల్లర వేషాలు

**- మండిపడ్డ మంచిరెడ్డి**
**జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపు**

**రంగారెడ్డి జిల్లా, జనవరి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్** ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పై వివిద విచారణల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తున్నదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో కావాలనే కేసీఆర్ , కేటీఆర్ , హరీశ్ రావు లను సిట్ విచారణ పేరుతో వేధిస్తున్నారని , దీనికి నిరసనగా ఈరోజు ( ఆదివారం ) జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు , తెలంగాణ వాదులకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం మీద కమీషన్లు వేసి కేసీఆర్ మీద బురద చల్లడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయని చెప్పారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో జరుగుతున్న తతంగాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా సిట్ అధికారులు ఇష్టారాజ్యంగా



వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. సీఆర్పీసీ 160 కింద సాక్ష్యాలుగా విచారణకు పిలిచి గంటలు గంటలు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుగా విచారణ చేస్తున్నారని అన్నారు. రెండేళ్లుగా ఈ కేసులో సాదించింది ఏమీ లేదని , కేవలం కాంగ్రెస్ హామీలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. సెలవు రోజుల్లో విచారణలు , కూల్చివేతలు చేయవద్దని హైకోర్టు ఎన్నిమార్లు మొట్టికాయలు వేసినా మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. చట్టాలను గౌరవించడం , న్యాయస్థానాల ఆదేశాలను పాటించడం కాంగ్రెస్ పాలకులకు అలవాటు లేదని చెప్పారు. టెలిగ్రాఫిక్ చట్టం పరిధిలోనే జరిగిన విషయాలను కావాలనే సిట్ విచారణ పేరిట ఏండ్లుగా సాగదీసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ మీద జరుగుతున్న కుట్రలు తెలంగాణ ప్రజల మనసులను గాయపరిచాయని చెప్పారు. దీని ఫలితాలను తగు రీతిలో కాంగ్రెస్ నాయకులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండు నెలల క్రితం ఇవ్వవలసిన రైతుబంధు ఊసెత్తకుండా ఉండడం కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ విచారణ పేరుతో జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా మండల , మున్సిపాలిటీ కేంద్రాల్లో ఆదివారం బైక్ ర్యాలీలు , నిరసనలు శాంతియుతంగా జరపాలని ఆయన పిలుపునిచ్చారు.

# విధి కుక్కలు ,కోతుల సమస్య పై అవగాహన సమావేశం

**ఇబ్రహింపట్నం, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** యాచారం గ్రామ పంచాయతీలో పరిధిలో విధి కుక్కలు ,కోతుల సమస్య పై జరిగిన అవగాహన సమావేశం లో ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...
గ్రామంలో విధి కుక్కలు సమస్య చాలా తీవ్రంగా ఉంది అన్నారు. ఊర్లో చాలామంది కుక్కల కాటుకు గురై గాయపడి న సంఘటనలు తమదృష్టికి వోచినటు చెప్పారు దీనిపై అని విభాగాల అధికారులు తో ఈ సమావేశం నిర్వహించనట్టు తెలిపారు. ఈ సమస్యను శాశ్వత పరిష్కారం చూపించాలని సంబంధించిన అధికారుల ను ఆదేశించారు. మండల పరిషత్ పశు సంవర్ధక శాఖ, ఆరోగ్య శాఖ అధికారుల ను



ఆదేశించారు. అదే విదంగా కోతుల సమస్య పై కూడా వ్యవసాయ శాఖ అధికారులని రైతాంగానికి నష్టం కలుగకుండా సోలార్ పెన్సింగ్ ఏర్పాటు కు ప్రభుత్వ పథకాలు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లో మండల స్థాయి అధికారులు,తహసీల్దార్, అయ్యప్ప, మండల ప్రత్యేక అధికారి మాధవ రావు మండల సూపరెండేంట్ శైలజ
వీూ శ్రీలత స్థానిక సర్పంచ్ మస్కు అనిత శరణం, SI మదుకుమార్,వెటర్నరీ డాక్టర్ రేఖ, వైద్య అధికారి డా. రాజ్యాలక్మి, మండల వ్యవసాయ అధికారి రవినాథ్ వివిద గ్రామాల సర్పంచ్ లు,బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఉప్పల భాస్కర్, మస్కు రమేష్, వెంకట్ రెడ్డి,గ్రామ ప్రజలు ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫోటో పోటీలో మల్లేష్ కి ప్రథమ బహుమతి

హైదరాబాద్,జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఖమ్మం పట్టణంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటో పోటీలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుమార్ ప్రథమ బహుమతిని సాధించారు. దేశవ్యాప్తంగా పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్న ఈ పోటీలో మల్లేష్ కుమార్ తీసిన ఫోటో న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ, సాంకేతిక నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిన ఈ




ఫోటోకు ప్రథమ బహుమతి లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్‌ను ఫోటోగ్రఫీ రంగానికి చెందిన ప్రముఖులు, కళాభిమానులు అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు యువ ఫోటోగ్రాఫర్లకు ప్రేరణగా నిలుస్తాయని, మల్లేష్ కుమార్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల కల్వకుర్తిలో 6 వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**కల్వకుర్తి,జనవరి 31( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** కల్వకుర్తి సీబీఎస్సీకి అనుబంధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ అయిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తిలో ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో దరఖాస్తు చేయదలచిన వారు షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెంది ప్రస్తుతం 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు, అభ్యర్థులు 31 మార్చి 2013 నుంచి 31 మార్చి 2016 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని, వారి తల్లితండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలుగా, గ్రామీణ ప్రాంతాలలో 1. 5 లక్ష లకు మించకూడదని అన్నారు. దరఖాస్తుల చివరి తేది ఫిబ్రవరి 20, 2026 వరకు ఆన్లైన్ అడ్రస్ ొంవఎతీం.న్రశీజ.ఱఅ లో అప్లై చేసుకోవాలని తెలిపారు. 6వ,తరగతిలో మొత్తం 60 సీట్లు ఉంటాయి. వీటిలో 30 సీట్లు బాలురకు, 30 సీట్లు బాలికలకు కేటాయించబడ్డాయని తెలియజేశారు. ఇందులో ఎస్టీ విద్యార్థిని,విద్యార్థులకు 90% సీట్లు కేటాయించబడతాయి. తెలిపారు

# ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



**కల్వకుర్తి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల పర్యవేక్షణ అధికారి రాజ్యలక్ష్మి పరిశీలించారు. నామినేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌లను పరిశీలించి, ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహాముద్ షేక్, ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో వెంకట్ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుట్లలో జోరుగా యూత్ కాంగ్రెస్ టోర్నమెంట్

**రెండో రౌండ్ విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందజేసిన**
**ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్**



**మంచాల, జనవరి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆరుట్ల గ్రామంలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో రెండో రౌండ్ పూర్తి అయినాయి రెండో రౌండ్ విజేతలుగా నిలిచిన జట్లకు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎండి సజిని అనంగల్ల జగన్నాధం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఆరుట్ల అధ్యక్ష కార్యదర్శులు బుడిగల పరమేష్ చీమర్ల గణేష్ నాయకులు వెదిరే రమణా రెడ్డి మానిపాటి వెంకటేష్ ఎన్నిదుల సురేష్ బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ దాసరమోని అశోక్ చెనమోని శంకర్ పంబాల శివ జోగు జగన్ తవిటి యాదగిరి ఆడెపు మధు జిలమోని శ్రీనివాస్ ఆమంచ జగన్ తదితరులు పాల్గొన్నారు.